బెంగళూరులో తొక్కిసలాట బాధాకరం

- భద్రతా వైఫల్యంతోనే యువకుల మరణాలు
- సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

- వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 06, జూన్ 2025 8 పేజీలు

శ్రీవారి మెట్టు వద్ద ఇచ్చే దివ్యదర్శనం

టోకెన్ల జారీ కౌంటర్లు తాత్కాలికంగా మార్పు

విశాలాంధ్ర-చంద్రగిరి: శ్రీవారి దర్శనార్థం శ్రీవారి మెట్టువద్ద నుండి కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు దివ్యదర్శనం టోకెన్ల జారీ కౌంటర్లను తాత్కాలికంగా శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరిలోని భూదేవి కాంప్లెక్స్ మార్చాలని టీటీడీ నిర్ణయించింది. ఈ మేరకు ఈ నూతన కౌంటర్లు శుక్రవారం సాయంత్రం నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో అందుబాటులోకి రానున్నాయి. ఇదే అంశానికి సంబంధించి టిటిడి ఈవో జె. శ్యామలరావు వర్చువల్ సమావేశం ద్వారా టిటిడి అధికారులతో సమీక్షించారు.

సమావేశం లోని కొన్ని ముఖ్య అంశాలు:

శ్రీవారి మెట్టు నుండి కాలినడకన వెళ్లే దివ్య దర్శనం భక్తులకు టోకెన్ల జారీ కోసం భూదేవి కాంప్లెక్స్ లో తాత్కాలికంగా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు, ఈ నెల 6వ తేదీ శుక్రవారం సాయంత్రం నుండి టోకెన్లుజరీ ప్రక్రియ టోకెన్ల లభ్యత మేరకు ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ప్రారంభం కానుంది. తమ ఆధార్ చూపించి దివ్యదర్శనం టోకెన్లు పొందిన భక్తులు శ్రీవారి మెట్టులోని 1200వ మెట్టు దగ్గర స్కాన్ చేసుకోవాలి. శనివారం శ్రీవారి దర్శనం నిమిత్తం

-2లో

పకడ్బందీగా డీఎస్సీ

- జిల్లా కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్
- నేటి నుండి ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చిన నేపథ్యంలో నేటి నుండి జూన్ 6 నుండి జరగబోవు మెగా డీఎస్సీ పరీక్షలు పకడ్బందీగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి, సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి రేపటినుండి జరగబోవు డిఎస్సీ పరీక్షల నిర్వహణపై దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మన గౌరవ ముఖ్యమంత్రి మొట్టమొదటి ఫైలు డీఎస్సీ పై సంతకం చేసినారని, ఆ మేరకు డీఎస్సీ నిర్వహణ నోటిఫికేషన్ విడుదలకు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి చర్యలు తీసుకుని నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో ఈ నెల జూన్ 6 నుండి డీఎస్సీ పరీక్షలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని, మన తిరుపతి జిల్లాలో 8 సెంటర్లలో నిర్వహించనున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఏడు సంవత్సరాల తర్వాత నిర్వహిస్తున్న డీఎస్సీ పరీక్ష అన్ని జాగ్రత్తలతో నిర్వహించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు అయిదు లక్షల పై చిలుకు అప్లికేషన్స్ వచ్చినాయని, పెద్దఎత్తున అభ్యర్థులు డిఎస్సీ పరీక్షలకు హాజరవుతున్న నేపథ్యంలో మన జిల్లాలో డీఎస్సీ పరీక్షల నిర్వహణలో ఎలాంటి అలసత్వం లోటుపాట్లు మాల్ ప్రాక్టీస్ లేకుండా కట్టుదిట్టంగా నిర్వహించాలని ఏదైనా లోపాలు జరిగితే తప్పకుండా కఠిన చర్యలు ఉంటాయని కలెక్టర్ అధికారులని హెచ్చరించారు. పరీక్షకు హెూజరగు అభ్యర్థులు పరీక్షా సమయము కంటే 15 నిమిషాల

-2లో

చెరువులో మునిగి ముగ్గురు చిన్నారులు దుర్మరణం

వి.కోట మండలం మోట్లపల్లి గ్రామంలో ఘటన

- వార్త మెయిన్‌లో

వ్యవసాయ యాంత్రీకరణకు ఊతం

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: వ్యవసాయరంగం కనుమరుగు కాకుండా వ్యవసాయ యాంత్రీకరణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఊతమిస్తున్నదని తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని పార్లపల్లి గ్రామానికి చెందిన గణేష్ గ్రూప్ గురువారం శ్రీకాళహస్తి పట్టణంలోని వ్యవసాయ డివిజన్ కార్యాలయం నందు యంత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్లు పది లక్షల రూపాయలు విలువ చేసే డ్రోన్ పిచికారి యంత్రాన్ని టి.దామోదరానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టినటువంటి పీఎం కిసాన్ పథకం ద్వారా జిల్లాలోని రైతులను ప్రోత్సహించడానికి, పంటల సాగులో కూలీల ఖర్చును తగ్గించడానికి వ్యవసాయ యాంత్రీకరణను కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదన్నారు. ఐదు ఎకరాలకన్నా తక్కువ భూములు ఉన్న రైతులకు సబ్సిడీపై వివిధ రకాల పరికరాలు అందించడానికి ఏర్పాట్లు చేసిందన్నారు.ఈ పరికరాలను రైతులు తమ సొంత అవసరాలకు వినియోగించుకోవడంతో పాటు తోటి రైతులకు కూడా తగిన రుసుము తో సేవలు అందించే అవకాశం చేసుకోవచ్చు అన్నారు. ఈ యంత్రం ఖరీదు పది లక్షల రూపాయలు, 8 లక్షల రూపాయల సబ్సిడీ కింద రైతులకు అందిస్తున్నారు. రైతు రెండు లక్షల రూపాయలు బ్యాంకుకు చెల్లించాలన్నారు. ముందస్తుగా వినియోగదారులు 2 లక్ష రూపాయలు బ్యాంకులో డిపాజిట్ చేయాలి. రైతులు వ్యవసాయ యాంత్రీకరణ పద్ధతులను అవలంబించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఊతమిస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ అధికారి రమేష్ రెడ్డి, బి ఎన్ కండ్రిగ మండల వ్యవసాయ శాఖ అధికారి భారతి, ఉన్నత స్థాయి అధికారులు రైతులు పాల్గొన్నారు.

బనకచర్ల ప్రాజెక్ట్‌పై కూటమి కుట్ర

- పెండింగ్ ప్రాజెక్టులను వదిలి బనకచర్లపైనే దృష్టి ఎందుకు?
- అలా చేస్తే కృష్ణ, గుంటూరు, తెలంగాణ ప్రాంతం నుంచి వ్యతిరేకత రాదా?
- కాంట్రాక్టర్లు, కార్పొరేట్ల కమీషన్ల కోసమే ప్రాజెక్టు ప్రతిపాదనా?
- ప్రభుత్వం పునరాలోచన చేయాలి
- రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులు ప్రాధాన్యతగా పూర్తి చేయాలి
- మీడియా సమావేశంలో సీపీఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ

పకడ్బందీగా డీఎస్సీ

(మొదటి పేజీ తరువాయి) ముందుగానే పరీక్షాకేంద్రమునకు హాజరు కావలెనని 1 నిమిషము అలస్యమైనను పరీక్షకు అనుమతించబడరని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, ఆర్డీవోలు, జిల్లా విద్యాశాఖాధికారి కెవిఎన్ కుమార్, అదనపు ఎస్పీ శ్రీనివాసులు, జిల్లా వైద్య శాఖాధికారి బాలాజీ నాయక్, ప్రాంతీయ అధికారి ఏపీఎస్ఆర్టిసి, సుపెరింటెడెంట్ ఇంజనీర్ ఏపీఎస్పిడిసిఎల్, ఏపీఎస్పిడిసిఎల్ విద్యుత్ శాఖ, సంభందిత అధికారులు పాల్గొన్నారు.

నేటి నుండి ఏపీ మెగా డీఎస్సీ పరీక్షలు

డీఎస్సీ గ్రీవెన్స్ సెల్ నెంబర్: 9032185001- జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర-చిత్తూరు: శుక్రవారం నుంచి నిర్వహించే ఏపీ మెగా డీఎస్సీ – 2025 నిర్వహణ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తెలిపారు.గురువారం జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా ఏపీ మెగా డీఎస్సీ – 2025 నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీ మెగా డీఎస్సీ 2025, ఉపాధ్యాయ అర్హత పరీక్ష ను శుక్రవారం నుంచి జూన్ 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ కోసం అన్ని ఏర్పాట్లను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎక్కడ ఎటువంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షా కేంద్రాలలో ఏర్పాటు ఉండాలని ఆదేశించినట్లు తెలిపారు.అభ్యర్థులు పరీక్షా కేంద్రాలను నిర్ణయించుకోవడంలో భాగంగా చెన్నైలో పరీక్ష కేంద్రంగా ఎంపిక చేసుకున్న వారికి అక్కడే పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చిత్తూరు జిల్లాకు సంబంధించి మొత్తం ఎనిమిది పరీక్ష కేంద్రాలు ఉండగా అందులో 4 పరీక్ష కేంద్రాలు చిత్తూరు జిల్లాలో, మరో నాలుగు పరీక్ష కేంద్రాలు చెన్నైలో ఉన్నాయని చెన్నైలో నిర్వహించే పరీక్ష కేంద్రాల నిర్వహణ కూడా చిత్తూరు జిల్లా విద్యాశాఖచే పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. చిత్తూరు జిల్లాలోని నాలుగు పరీక్ష కేంద్రాల లో 22,046 మంది ఈ పరీక్షలకు హాజరవుతుండగా.చెన్నై లోని నాలుగుపరీక్ష కేంద్రాలలో 1,484 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతున్నారనీ వివరించారుప్రతిరోజు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 వరకు, మధ్యాహ్నం 02:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. మెగా డీఎస్సీ – 2025 పరీక్షల సజావు నిర్వహణకు పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు తో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆర్ డి ఓ లు వారి పరిధిలోని పరీక్షా కేంద్రాలను పరిశీలించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాలలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, సైన్ బోర్డ్స్ ఉండాలన్నారు. పరీక్షల కోసం కంట్రోల్ రూమ్ ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.పరీక్షల నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు ఉన్న గ్రీవెన్స్ సెల్ నెంబర్ 9032185001 కు సంప్రదించవచ్చునని తెలిపారు.

తాత్కాలికంగా మార్పు

(మొదటి పేజీ తరువాయి) శుక్రవారం సాయంత్రం దివ్య దర్శనం టోకెన్లు మంజూరు చేస్తారు. ఇదే సమయంలో మరోపక్క ఎస్ ఎస్ డి టోకెన్లను కూడా అలిపిరి భూదేవి కాంప్లెక్స్ లో వాటి కొరకు నిర్దేశించిన కౌంటర్లలో అందిస్తారు. భక్తుల రద్దీ నేపథ్యంలో భద్రత, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా టిటిడి విజిలెన్స్ మరియు సెక్యూరిటీ, జిల్లా పోలీసులు సమన్వయంతో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఈవో ఆదేశించారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్ద టోకెన్ల జారీ ప్రక్రియ సజావుగా జరిగేలా నిరంతరం పర్యవేక్షించడానికి అధికారుల బృందాన్ని నియమించి, టోకెన్ కౌంటర్ల దగ్గర ఇబ్బంది లేని వాతావరణం ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. శ్రీవారి మెట్టు వద్ద నుండి అలిపిరి భూదేవి కాంప్లెక్స్ వద్దకు టోకెన్ కౌంటర్ల తాత్కాలిక మార్పు అంశంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. భక్తుల సౌకర్యార్థం పటిష్ట క్యూలైన్లను ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భక్తులకు అందించే అన్నప్రసాదాలు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయా విభాగాధిపతులను సూచించారు. శ్రీవారి సేవకుల సేవలను వినియోగించుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, తిరుపతి జేఈవో వి. వీరబ్రహ్మం, టీటీడీ ఇన్చార్జి సీవీఅండ్ఎస్వో మరియు తిరుపతి జిల్లా ఎస్పీ హర్షవర్ధన్రాజు, సీఈ సత్యనారాయణ, ఎస్ఈలు మనోహరం, వెంకటేశ్వర్లు, జీఎం (ట్రాన్స్పోర్ట్) శేషారెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, సెల్వం, గోవింద రాజన్, సోమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

జేశాప్ క్రికెట్ పోటీల్లో రన్నర్స్‌గా చిత్తూరు జట్టు

బెస్ట్ బౌలర్ ఆఫ్ ది అవార్డు కెప్టెన్ శ్రీనివాసులు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: గుంటూరు వేదికగా జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (జేశాప్) ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జరుగుతున్న అమరావతి కప్ క్రికెట్ పోటీల్లో ఫైనల్స్‌లో చిత్తూరు, కడప జట్లు తలపడగా కడప జట్టు ఫైనల్ విజేతగా నిలువగా చిత్తూరు జట్టు రన్నర్స్ గా నిలిచారు.ఉదయం జరిగిన మొదటి సెమీఫైనల్స్ లో చిత్తూరు, వెస్ట్ గోదావరి జట్టు తలపడగా వెస్ట్ గోదావరి జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 103 పరుగులు చేసింది. 104 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చిత్తూరు జట్టు 13.4 ఓవర్లలో 108 పరుగులు చేసి విజయం సాధించింది. రెండో సెమీఫైనల్స్ లో కడప జట్టు నిర్నిత 12 ఓవర్లలో 140 పరుగులు చేయగా, శ్రీకాకుళం గట్టు 102 పరుగులు చేసి ఓటమిపాలైంది.దీంతో చిత్తూరు కడప జట్లు ఫైనల్ కు చేరుకున్నాయి.మధ్యాహ్నం గుంటూరు పోలీస్ ఫెరేడ్ గ్రౌండ్ లో జరిగిన ఫైనల్ మ్యాచ్ లో మొదట బ్యాటింగ్ చేసిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169 పరుగులు చేసింది.170 పరుగుల విజయలక్ష్మితో బరిలోకి దిగిన చిత్తూరు జట్టు నిర్ణీత 16 ఓవలలో 135/6 పరుగులు చేసి ఓటమిపాలైంది.దీంతో కడప జట్టు అమరావతి ట్రోఫీ విజేతలగా నిలవగా, చిత్తూరు జట్టు రన్నర్స్ ట్రోఫీని దక్కించుకున్నారు. టోర్నీ మొత్తంలో అత్యధిక వికెట్లు సాధించిన చిత్తూరు జట్టు కెప్టెన్ శ్రీనివాసులు బెస్ట్ బౌలర్ అవార్డు కైవసం చేసుకున్నారు. బెస్ట్ బ్యాట్స్ మెన్ గా కడప జట్టు ప్లేయర్ పటాన్ నిలిచారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ విన్నర్స్, రన్నర్స్ జట్లకు ట్రోఫీలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్తల సేకరణలో ఎప్పుడు బిజీగా ఉండే జర్నలిస్టులు క్రీడలలో ఇంతగా రాణిస్తూ ఉండడం నిజంగా అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని 13 జట్లు ఇందులో పాల్గొనడం గొప్ప విషయం అన్నారు. విన్నర్స్, రన్నర్స్ గా నిలిచిన కడప, చిత్తూరు జట్లకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ, కిమ్స్ శిఖర హాస్పిటల్ ఆర్థోపెడిక్ డాక్టర్ డాక్టర్ జయకిషన్, స్పోర్ట్స్ ఇంజూరీ స్పెషలిస్ట్ డాక్టర్ సాయి కృష్ణ, భాష్యం కిరీటి,జేశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్, టోర్నమెంట్ నిర్వాహకులు పుల్లం శెట్టి ఉదయ్ కుమార్, పెంజెర్ల రాజేష్ ఇక్కుర్తి వెంకటేష్,బందారు రాము,జేశాప్ రాష్ట్ర,జిల్లా నాయకులు క్రీడా జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల కక్షసాధింపులు సహించరానివి

చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆవేదన

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి జిల్లా రాజకీయ వర్గాల్లో పెను చర్చనీయాంశంగా మారిన అంశంపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ శాసన సభ్యుడు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తుమ్మల గుంట లోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, పోలీసు వ్యవస్థ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఆరోపించారు. ప్రజలను రక్షించాల్సిన పోలీసులే రాజకీయ కక్షలు తీర్చుకుంటున్నారని మండిపడ్డారు. చెవిరెడ్డి మాట్లాడుతూ ఏడాది క్రితం జరిగిన ఎన్నికల సమయంలో ఒక వ్యక్తి వద్ద రూ.8 కోట్ల నగదు పట్టుబడింది. ఆ డబ్బుకు సంబంధించి అన్ని ఆధారాలు అప్పుడే సమర్పించాం. అయినా ఇప్పటివరకు ఆ నగదు విడుదల చేయలేదు. ఈ వ్యవహారం కోర్టులో ఉంది. నిజమైన ఆధారాలు ఉన్నప్పటికీ, విచారణ పేరుతో వేధింపులు కొనసాగుతున్నాయని అన్నారు. తాను ప్రభుత్వ విప్‌గా ఉన్న సమయంలో తనకు గన్ మ్యాన్‌గా పనిచేసిన కానిస్టేబుల్ గిరిని పోలీసులు బలవంతంగా విచారిస్తున్నార న్నారు. ఆ డబ్బులు నాది అని ఒప్పుకోవాలని గిరిని బెదిరిస్తున్నారు. 200 నుండి 500 కోట్ల నగదు తరలించానని చెప్పమంటున్నారు. ఐదు రోజులపాటు గిరిని టార్చర్ చేశారు. నాపై కేసు పెట్టేందుకు కుట్రలు కొనసాగిస్తున్నాయని ఆరోపించారు. నన్ను అరెస్ట్ చేయాలనుకుంటే స్పష్టంగా చెప్పండి. నేను పారిపోను, నేనే వచ్చి లొంగిపోతాను. కానీ ఇలా రాజకీయ కక్షసాధింపు చర్యలు మంచిది కాదు. న్యాయస్థానాల్లో నిజం తేలుతుంది. రేపు ఇదే కేసుల్లో మీరు జైలుకు పోతారు అని హెచ్చరించారు. తన కుమారుడిపై నకిలీ కేసులు బనాయిస్తున్నారని చెవిరెడ్డి అన్నారు. ఇదంతా కుట్రలో భాగమేనని, తనను లిక్కర్ కేసులోనూ కలిపేందుకు కుట్ర జరుగుతోందని ఆరోపించారు.మద్యం వల్ల నా ఇంట్లో ఇద్దరు చనిపోయారు. మద్యం వ్యతిరేకిగా నన్ను బలవంతంగా లిక్కర్ కేసులో లాగడం తగదన్నారు. బెటాలియన్లు అవసరం లేదు. నన్ను పిలిస్తే నేనే వచ్చి లొంగిపోతాను. కానిస్టేబుల్‌లను బెదిరించి నన్ను ముడిపెట్టే ప్రయత్నాలు సాగితే ప్రజలు సమాధానం చెబుతారా అని అన్నారు. ఈ వ్యాఖ్యలు జిల్లాలో రాజకీయ ఉత్పాతం రేపుతున్నాయి. అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య విమర్శలు, ప్రతివిమర్శలు ముదురుతున్నాయి.

రోడ్డు ప్రమాదాలకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే కారణం

విశాలాంధ్ర-గుడిపాల: నిన్న చోటుచేసుకున్న ఘోర రోడ్డు ప్రమాదానికి జాతీయ హైవే (బెంగళూరు – చెన్నై) కాంట్రాక్టర్ల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని ప్రయాణికులు తీవ్రంగా మండిపడుతున్నారు. ప్రమాద ఘటనపై స్పందించిన గుడిపాల ఎస్సై, బాధిత కుటుంబ కంప్లైంట్ మేరకు జాతీయ హైవే అధికారులపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రయాణికుల ప్రాణాలతో చెలగాటలాడుతున్న హైవే అధికారులు, సరైన రోడ్డు ప్రమాణాలు, హెచ్చరికలు, సూచికల లేమితో మృతులకు కారణమవుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. పలు గ్రామాలు హైవే కు ఆనుకుని ఉన్నా కనీస సర్వీస్ రోడ్లు లేకుండా పనులు సాగుతున్నాయని వాపోతున్నారు. ప్రభుత్వం కేటాయించిన భూమిని కొందరు ఆక్రమించుకొని వ్యాపారాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో రోడ్లు ఇరుకై ప్రమాదాలకు కొలువుగా మారి వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. గత నెల వ్యవధిలోనే ఈ హైవేపై పలు ప్రమాదాలు చోటు చేసుకుని అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. పలువురు గాయాలపాలయ్యారు. బాధిత కుటుంబాలు మరియు ప్రయాణికులు ఉన్నతాధికారులు హస్తక్షేపం చేసి, హైవే అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్

విశాలాంధ్ర-పుత్తూరు: పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుత్తూరు పట్టణంలోని పుత్తూరు-తిరుపతి రోడ్డు నందు పుత్తూరు పురపాలక సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమానికి నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇల్లు, పరిసరాల్లో మొక్కలు నాటాలని సూచించారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్ నిషేధించి, నారసంచులను ఉపయోగించి పర్యావరణాన్ని ప్రతి ఒక్కరు పరిరక్షించాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్, మండల పరిషత్, ఫారెస్ట్ అధికారులు, వివిధ విభాగాల అధికారులు, డ్వాక్రా మహిళలు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తోటి సంపూర్ణమ్మను పరామర్శించిన రాకేష్ కిరణ్

విశాలాంధ్ర-పుత్తూరు: నారాయణవనం మండలంలోని కశిం మిట్ట గ్రామపంచాయతీ దళితవాడలో మాజీ సింగల్ విండో డైరెక్టర్ టి సొరకాయలు సత్యమని అనారోగ్యంతో ఉంటున్న సమయంలో చిత్తూరు ఉమ్మడి జిల్లాలు వైకాపా క్రియాశీల కార్యదర్శి టి.రాకేష్ కిరణ్ గురువారం టి.సంపూర్ణమ్మ ను ఆయన పరామర్శించిన ద్విచక్ర వాహనాల్లో వస్తున్న సమయంలో జారీ పడిపోవడంతో కుడి చేతి చిన్న దెబ్బ తగలడంతో కట్టు వేయడంతో ఆమె ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని వైకాపా పార్టీ మీ కుటుంబానికి అండగా ఉంటుందని అధైర్యపడవద్దు ధైర్యంగా ఉండాలని తెలిపారు. అనంతరం తన కుమారుడు సాయి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబానికి అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని తెలిపారు. అదేవిధంగా ఎప్పుడు ఏ కష్టం వచ్చినా మీకు అండగా మేమంతు ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు అశోక్ మండల కార్యదర్శి బాబు మంజునాథ్ వాసు లోకనాథం పర్మ గోకుల్ కశిమిట్ల వైకాపా పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆటో స్టాండ్ ప్రారంభం

నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలి చంద్రశేఖర్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర-తిరుపతి: ఏఐటియుసి ఆధ్వర్యంలో తిరుపతి రూరల్ మండలం శ్రీనివాసపురం పంచాయతీలో హెచ్‌పి పెట్రోల్ బంకు వద్ద ఆటో స్టాండ్‌ను గురువారం ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంకు నగర ఆటో యూనియన్ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి. ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్.శివ. ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్‌డి రవి.. సిపిఐ నగర కార్యదర్శి జె విశ్వనాథ్. ఓటేరు కార్యదర్శి పద్మనాభ రెడ్డి. ఆటో యూనియన్ నగర అధ్యక్షులు కార్యదర్శి సురేష్ వెంకటేష్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడతా ఆటో కార్మికులు కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని. నూతన క్రిమినల్ చట్టాలను రద్దు చేయాలని. ఆటో కార్మికులపై పోలీసుల మున్సిపల్ అధికారుల వేధింపులు సరికాదని వారికి అండగా ఏఐటియుసి ఎర్రజెండా ఉంటుందని కార్మికులు ఐక్యంగా ఉండాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై ఆందోళన పోరాట కార్యక్రమాలలో పాలు పంచుకోవాలని జూలై 9వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనలను వ్యక్తం చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచేందుకు కార్మిక సంఘాలు స్థానిక ఫెడరేషన్ లు ఇచ్చే పిలుపు అమలులో ముందుండాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్టాండ్ లీడర్ లోకనాథం హరిబాబు గణేష్ అశోక్ భవాని తదితరులు పాల్గొన్నారు.

చంద్రగిరి నియోజకవర్గ గుజురి సంఘం నూతన కమిటి ఎన్నిక

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక చంద్రగిరి లోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో నియోజకవర్గ గుజిరి సంఘం జనరల్ బాడి సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఏఐటీయుసి జిల్లా ఆఫీసు బేరర్ ఉదయ్ కుమార్, గుజీరి సంఘం జిల్లా కన్వీనర్ అల్లా భక్ష్ ముఖ్య అతిధులుగా హాజరయి నియోజక వర్గ నూతన సమితిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా రాధ లత, ఉపాధ్యక్షులుగా రాజు దేవ్ శర్మ, కార్యదర్శిగా ధామినేడు రాము సహాయ కార్యదర్శి లుగా రమేష్ కోశాధికారిగా అలి భాష తో పాటు11 మందిని సమితి సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. నూతన ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ చంద్రగిరి నియోజక వర్గం లోని గిజిరి వ్యాపారుల సంఘ సమస్యల పై పోరాటాలు చేస్తామని అలాగే చంద్రగిరి ప్రాంతంలో వున్న గుజిరి వ్యాపారస్తులకు స్థలాలు కేటాయించి లైసెన్స్ కార్డు లు ఇచ్చేవరకు దశల వారీ కార్యక్రమాలు చేస్తామని ఈ నెల 20న తిరుపతిలో జరిగే జిల్లా మహాసభలకు నియోజకవర్గం నుంచి ఎక్కువమంది తరలి రావాలని పిలుపునిచ్చారు.

బక్రీద్‌ను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలోని అంజుమన్ కమిటీ కార్యాలయం నందు కమిటీ అధ్యక్ష కార్యదర్శులు సభ్యులు గురువారం సమావేశమయ్యారు. పట్టణంలోని మసీదులకు సంబంధించిన ముస్లిం సోదరులు బక్రీదు రోజున నమాజు చదువుకోవడానికి గల సమయాలను ఈ సమావేశం ద్వారా ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా కొత్తపేట మసీదు కు సంబంధించిన వారు ఆరు గంటల 15 నిమిషాలకు ఎం బి టి రోడ్డు మసీదుకు సంబంధించిన వారు 6 గంటల 15 నిమిషాలకు ఎన్‌ఎస్ పేట సంబంధించిన యూత్గా మైదానం కు వెళ్లేవారు ఏడు గంటల 30 నిమిషాలకు పోస్ట్ ఆఫీస్ మసీదు వారు ఏడు గంటలకు ఎన్ ఎస్ పేట మసీదు వారు ఎన్ని గంటలకు రాంపల్లి మసీదు వారు ఎనిమిది గంటల 30 నిమిషములకు జమాత మసీదు వారు 9 గంటలకు నమాజ్ చదువుకోవాలని తెలిపిన ఇవ్వడం జరిగింది ప్రతి ఒక్క ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో స్నేహభావంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు కాకుండా ప్రతి ఒక్కరు ఈద్గా మైదానాలకు వచ్చి నమాజ్ చదువుకొని అల్లా ఆశీస్సులు పొందాలని కోరారు ఈ కార్యక్రమంలో అంజుమన్ ప్రెసిడెంట్ ఎంఎస్ సలీం సెక్రటరీ ఇబ్రహీం వైస్ ప్రెసిడెంట్ జాఫర్ ఇస్మాయిల్ మూలాన కాజీ ఇర్ఫాన్ డోర్ మహమ్మద్ ఫజ్లుల్లా పట్టణంలోని అన్ని మసీదుల ఇమాములు పాల్గొన్నారు.

జిల్లా అదనపు వైద్యాధికారి డాక్టర్ మురళీకృష్ణకు ఘన సన్మానం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి డివిజన్ జిల్లా అదనపు వైద్య అధికారి డాక్టర్ మురళీకృష్ణ కు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నందు నగరంలో యూ.పీ.హెచ్సీ. నందు రీ డిప్లయ్మెంట్ హెల్త్ అసిస్టెంట్లు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ అందరం సమిష్టిగా కలిసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతోపాటు వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు నంబి మధు, బాలకృష్ణారెడ్డి, భువనగిరి, కోటి, వేణు, శ్రీనివాసులు నాయుడు, శివ తదితరులు పాల్గొన్నారు.

యస్వీయూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ లోని ఎన్.ఎస్.ఎస్ విభాగం, స్టూడెంట్ వెల్ఫేర్ మరియు సాంస్కృతిక కళల విభాగం భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా యస్వీయూ ఉపకులపతి ఆచార్య చిప్పాడ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు పాల్గొన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం, ఆరోగ్యం కోసం, మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించినట్లు, ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాలని ప్రతిన బూనినట్లు ఎస్వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సిహెచ్. అప్పారావు రిజిస్ట్రార్ అన్నారు. యస్వీయూ లోని ఇంజనీరింగ్, కామర్స్ అండ్ మేనేజ్మెంట్, ఆర్ట్స్, సైన్స్ కళాశాలల ఎన్.ఎస్.ఎస్. యూనిట్లు పాల్గొన్నాయి. నిన్న విశ్వవిద్యాలయంలో పర్యావరణ సంరక్షణపై నిర్వహించిన వకృత్వ, వ్యాసరచన పోటీల్లో పాల్గొని, గెలుపొందిన విద్యార్థులకు ఉపకులపతి, రిజిస్ట్రార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆచార్య దామోదరం, ఆచార్య లక్ష్మమ్మ, ఆచార్య ప్రయాగ, ఆచార్య జయచంద్ర, డా. పత్తిపాటి వివేక్, విశ్రాంత ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కల్లుపల్లి స్మశాన వాటికను కాపాడండి

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని కుమ్మర నత్తం పంచాయతీ పరిధిలో ఉన్న కల్లుపల్లికి చెందిన స్మశాన వాటికను రియల్ ఎస్టేట్ దారుల కబ్జా నుండి స్మశాన వాటికను కాపాడాలని కోరుతూ సిపిఐ నాయకులు వెంకట రమణారెడ్డి రామ్మూర్తి గురువారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి తాసిల్దార్ రాముకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వెంకట రమణారెడ్డి మాట్లాడుతూ మండలంలో ఎక్కడ చూసినా రియల్ ఎస్టేట్ దారులు స్మశాన వాటికలను కబ్జా చేసి వాటిని అమ్ముకుని సొమ్ము చేసుకోవడం జరుగుతుందన్నారు అందులో భాగంగానే కలుపల్లి స్మశాన వాటికను కొంతమంది కబ్జా చేసి చదును చేసి ప్లాట్లు వేయడం జరుగుతున్నది అన్నారు. వెంటనే రెవిన్యూ అధికారులు సంబంధిత స్మశాన వాటికను సందర్శించి రెవిన్యూ రికార్డులు ప్రకారం సర్వే చేసి ఎంత స్థలం ఉందో తేల్చి దానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

7 నుండి 11వ తేదీ వరకు పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక తెప్పోత్సవాలు జూన్ 07 నుండి 11వ తేదీ వరకు ఐదు రోజుల పాటు ఘనంగా జరుగనున్నాయి. ఈ ఉత్సవాల్లో శ్రీ అలమేలు మంగమ్మ పద్మసరోవర తీరంలో పాంచరాత్ర ఆగమపూజలు అందుకుని భక్తులను అనుగ్రహిస్తారు. ప్రతి సంవత్సరం అమ్మవారికి జ్యేష్ఠశుద్ధ ఏకాదశి నుండి పౌర్ణమి వరకు రమణీయంగా తెప్పోత్సవాలు నిర్వహిస్తారు. తెప్పోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు తిప్పలు, సంసార దుఃఖాలు తొలగి, మోక్షం సిద్ధిస్తుంది. పద్మసరస్సులో బంగారు పద్మం నుండి ఆవిర్భవించిన అలమేలు మంగ జీవకోటికి మాతృమూర్తిగా మారి భవజలధిలో మునిగి పోకుండా రక్షించి, సర్వసౌఖ్యాలు ప్రసాదిస్తారని తెప్పోత్సవాల అంతరార్థం. జూన్ 07వ తేదీ మొదటి రోజు రుక్మిణి, సత్యభామ సమేత శ్రీకృష్ణస్వామి, రెండో రోజు శ్రీ సుందరరాజస్వామి, చివరి మూడు రోజులు శ్రీ పద్మావతి అమ్మవారు తెప్పలపై విహరిస్తారు. తెప్పోత్సవాల్లో భాగంగా జూన్ 07వ తేదీ రాత్రి 7.30 - 8.30 గం.ల మధ్య శ్రీకృష్ణ స్వామివారు, జూన్ 08వ తేదీన శ్రీ సుందరరాజస్వామి వారు, జూన్ 09వ తేదీన శ్రీ పద్మావతీ అమ్మవారు నాలుగు మాడ వీధులలో విహరించనున్నారు. జూన్ 10వ తేదీ రాత్రి 8.30 - 10.00 గం.ల మధ్య గజ వాహనంపై, 11 తేదీ రాత్రి 8.30 - 10.00 గం.ల వరకు గరుడ వాహనంపై అమ్మవారు భక్తులను ఆశీర్వదించనున్నారు.జూన్ 14న ఉత్తరాషాడ నక్షత్రం సందర్భంగా సాయంత్రం 6.45 గంటలకు ఆలయ మాడ వీధులలో గజ వాహనంపై అమ్మవారు విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు.

ఆర్జితసేవలు రద్దు : తెప్పోత్సవాల కారణంగా తిరుచానూరు అమ్మవారి ఆలయంలో ఐదు రోజుల పాటు కల్యాణోత్సవం, ఊంజల్‌సేవను రద్దు చేశారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజు ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు, కోలాటాలు నిర్వహించనున్నారు.

మధ్యాహ్న భోజనం కార్మికులకు పెండింగ్ జీతాలు ఇవ్వాలి

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గంలోని వరదయ్యపాలెం మండల పాఠశాల మధ్యాహ్న భోజనం కార్మికుల సమావేశం ముని రాజమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సత్యవేడు నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు అంబకం చిన్నిరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న మధ్యాహ్న భోజనం కార్మికులకు జీతాలు ఇచ్చి ఐదు నెలలు గడుస్తుందని వెంటనే పెండింగ్ జీతాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం 26 వేలకు జీతం పెంచాలని ప్రతినెల జీతము మరియు వంట సరుకులు బిల్లులు ఇవ్వాలని ప్రతి పాఠశాలలో మధ్యాహ్న భోజన వంటగది ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికులు 30 సంవత్సరములుగా వంట పని చేస్తున్న 3 వేల రూపాయలు మాత్రమే వేతనం ఇవ్వడం జరుగుతా ఉందని మార్కెట్లో ఉప్పు నూనె ధరలు విపరీతంగా పెరుగుతున్న దానికనిగుణంగా బిల్లులు పెంచకపోవడం చాలా దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశాడు. స్కీం వర్కర్ల పేరుతో అంగన్వాడీ టీచర్లు. ఆశ వర్కర్లు గ్రీన్ అంబాసిడర్ పంచాయతీ వర్కర్లు తదితర పేర్లతో ప్రభుత్వం వారి వద్ద గొడ్డు చాకిరి చేయించుకుంటున్న వారికి అవసరమైన జీతభత్యాలు ఇవ్వడంలో ఏ మాత్రం శ్రద్ధ చూపడం లేదని అసలు వారిని మనుషుల కింద లెక్క చేయడం లేదని ఇది ఒక దుర్మార్గమైన వ్యవహారమని, సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రతి ఒక్కరికి 26 వేలకు తక్కువ లేకుండా వేతనం ఇవ్వాలని తీర్పు చెప్పినా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా పెడచెవిన పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కీం వర్కర్లు తమ విధి నిర్వహణలో వారికి చెప్పిన పని చేయడం తోటి వారి హక్కుల కోసం కనీస వేతనం. పిఎఫ్. ఈఎస్ఐ. గ్రాడ్యుయేట్ తో రిటైర్మెంట్ బెనిఫిట్స్. ఉద్యోగ భద్రత కోసం పెద్ద ఎత్తున పోరాట ఆందోళన కార్యక్రమాలు నిర్వహించవలసిన అవసరం ఉందని అందుకు ఏఐటీయూసీ ఎప్పుడు కార్మికులకు అండగా ఉంటుందని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. అన్ని రంగాలలో పనిచేస్తున్న స్కీం వర్కర్ల పై డిమాండ్లను పరిష్కారం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలని ఆయన చిన్ని రాజ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముని రాజమ్మ జ్ఞానమ్మ లలిత తదితరులు పాల్గొన్నారు.

కూటమి నేతల ఆధ్వర్యంలో వేరుశెనగ కాయలు పంపిణీ

విశాలాంధ్ర-పుంగనూరు: మండలంలోని రైతన్నలకు వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని భీమ గాని పల్లి రైతు భరోసా కేంద్రంలో ఏవో రాజేష్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కూటమినేతలు టిడిపి మండల అధ్యక్షులు మాధవరెడ్డి జనసేన మండల్ పార్టీ అధ్యక్షులు విరుపాక్షి నాయకులతో కలిసి పాల్గొని రైతన్నలకు వేరుశెనగ కాయలు ను గురువారం రోజున పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఇరువురు మండల అధ్యక్షులు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో వేరుశెనుగ కాయలు కోసం రైతులు ఎదురుచూసేవారు అన్నారు. సకాలంలో వేరుశెనగ కాయలు గత ప్రభుత్వం ఇవ్వకపోవడంతో చాలామంది రైతులు పంట పండించకుండా ఉండిపోవడం జరిగిందన్నారు. అలాంటి పరిస్థితి ఏర్పడకుండా మా కూటమి ప్రభుత్వం సకాలంలోనే రైతులు వేరుశెనగ కాయలు వేసుకునే విధంగా విత్తనాలు ఇస్తున్నామన్నారు. విత్తనాలు తీసుకున్న ప్రతి రైతు వాటిని సద్వినియోగం చేసుకొని పొలాల్లో విత్తనాలు వేయాలని కోరుతున్నామన్నారు. రైతన్న రారాజు కాబట్టి రైతు బాగుంటే రాష్ట్రం బాగుంటుంది రాష్ట్రం బాగుంటే ప్రభుత్వం బాగుంటుందని నినాదంతో మా ప్రభుత్వం సకాలంలో విత్తనాలు ఇచ్చి రైతు పక్షాన నిలబడడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రోగ్రాం సెక్రటరీ చైతన్య రాయల్ కూటమి నాయకులు ధర్మవరం శ్రీనివాసులు సుబ్బు హరి రాంబాబు శ్రీనివాసులు బాలాజీ నాయక్ కుమార్ నాగరాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం.. ప్రకృతిని కాపాడుకుందాం: తహసీల్దార్ శ్రీదేవి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కాలుష్య కోరల్లో ప్రకృతినీ పర్యావరణాన్నీ, మానవ ఆరోగ్యాన్నీ అనేక రూపాల్లో వినాశనం చేస్తోంది. అంటూ తహసీల్దార్ శ్రీదేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీదేవి మాట్లాడుతూ గడపగడపకు మొక్కలు నాటి ప్రకృతిని అభివృద్ధి పరచుకోవడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు,ఒకప్పుడు అందంగా అహ్లాదం గా. స్వచ్ఛంగా ఉన్న వాతావరణం క్రమంగా కనుమరగైపో తోందన్నారు. అవసరంలేని ఆధునికతతో, రకరకాల వ్యర్థాలతో, కాలుష్యాల తో జీవావరణ వ్యవస్థకు ప్రమాదం ఏర్పడుతోంది. ఇప్పటికే అది తీవ్రస్థాయికి చేరిందన్నారు. మనమందరం చేయి చేయి కలిపి ప్లాస్టిక్ నివారణకు విచ్చలవిడి వ్యర్థాలు పడవేయకుంట నివారించుటకు మన వంతు కృషి చేయాలని పేర్కొన్నారు. మానవ మనుగడ సాఫీగా ఉండాలంటే ప్రకృతిని పదిలంగా ఉంచుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. పర్యావరణంలో రోజు రోజుకూ వస్తున్న మార్పులు, వలన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేపట్టాల్సిన చర్యలు గుర్తించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ చంద్రబాబు నాయుడు. ఏవో, విఆర్ఓ లు ఆదిలక్ష్మి, తిరుమలేష్, విఆర్ఏలు అనిల్, హేమకుమార్, చెంగయ్య, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తుడా లేఔట్లలో మౌలిక సదుపాయాలు కల్పించండి

ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఏర్పాటు చేసిన లేఔట్లలో ప్రజలకు అవసర మయ్యే మౌళిక సదుపాయాలు కల్పించాలని ఉపాధ్యక్షులు ఎన్. మౌర్య అధికారులను ఆదేశిం చారు. మంగళం సమీపంలో ఏర్పాటు చేసిన శేషాచల హిల్ వ్యూ లే అవుట్‌ను గురువారం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ లేఔట్ నందు అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. లే అవుట్ నందు అనధికారిక నిర్మాణాలు, ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ఎస్. హెచ్.వి. లే అవుట్ నందు పార్కులను పరిశీలించి ఆక్రమణలకు గురి కాకుండా తగు ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈ.ఈ రవీంద్ర, ప్లానింగ్ అధికారులు తదితరులు ఉన్నారు.

నాయుడుపేటలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఏఎల్‌సిఎం గ్రౌండులో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన వనం - మనం కార్యక్రమంలో భాగంగా సూళ్లూరుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మొక్కలు నాటారు. కార్యక్రమంలో నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్ల, మున్సిపల్ వైస్ చైర్మన్ 786 రఫీ, ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పసల గంగా ప్రసాద్, టిడిపి జిల్లా యువత ఉపాధ్యక్షులు సుధీర్ రెడ్డి, తిరుపతి జిల్లా పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దార్ల రాజేంద్ర, పోలేరమ్మ చైర్మన్ సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, ఎస్‌జె జ్యువలరీ రాజేష్, టిడిపి యువ నాయకులు సుధీర్, మైలారి శేఖర్, బాబు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరుపేట మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మునిసిపల్ కమిషనర్ చిన్నయ్య పర్యవేక్షణలో ముందుగా మునిసిపల్ కార్యాలయం వద్ద నుండి పట్టణ పురవీధుల గుండా ర్యాలీ చేశారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్‌లో మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చి దిద్దడం ఒక్క చంద్రబాబు నాయుడు వల్లే అవుతుందని, గతం లో చంద్రబాబు చెట్లు పెంచితే వాటిని గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి నరికించి వేసి విధ్వంసం చేసాడని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమం లో టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆకుతోట రమేష్, కార్యదర్శి కిషోర్, రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పచ్చవ మాధవ నాయుడు, టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ టిడిపి నేతలు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షిద్దాం: ఎంపీడీవో

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి వ్యక్తి బాధ్యతగా వ్యవహరించాలని ఎంపీడీవో వెంకట్ రత్నమ్మ తెలిపారు మండలంలో కనమనంబేడు గ్రామంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం గ్రామ సర్పంచ్ కె.జనార్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామస్తులు పాఠశాల ప్రాంగణంలో ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలను చెత్త చెదారం తొలగించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీడీవో వెంకటరత్నమ్మ మాట్లాడుతూ నేటి దినాలలోఎక్కడ చూసినా భూమిలో కరిగిపోని, కలిసిపోని ప్లాస్టిక్ వ్యర్థాలే ఎక్కువ శాతం మన మధ్య ఉపయోగంలో ఉన్నాయన్నారు. బహిరంగ ప్రదేశాలలో విచ్చలవిడిగా ప్లాస్టిక్ వ్యర్ధాలు వేయడం వలన కాలుష్యానికి దారితీస్తుందన్నారు. వ్యర్థాలు తొలగించడానికి ప్రజలు ముందుకు రావాలని వెల్లడించారు. ప్లాస్టిక్ వాడకానికి స్వస్తి పలికి సహజసిద్ధమైన సంచులు ద్వారా జీవితం మనుగడను కొనసాగిద్దాం అన్నారు. మూగజీవాలైన ఆవులు గేదెలు, అనారోగ్య పాలవుతున్నాయి. వ్యర్థ కాలుష్యంతో పాటు వాహన కాలుష్యం ధ్వని కాలుష్యం పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరం మొక్కలు నాటడం అలవర్చుకోవాలన్నారు మొక్కలవల్ల మంచిగాలి వీస్తే వాళ్ళం. ఇప్పుడు అపార్ట్మెంట్లో నివాసం చేయడం వలన ఒక్క చెట్టు కూడా కనబడటం లేదు. అసలే ఓజోన్‌పొరతరిగి పోతున్న దన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకుడు మధు నాయుడు, సచివాలయం కార్యదర్శి వెంకటసుబ్బయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

పాఠశాలలోని ఆఫీస్ గది దగ్ధం

విశాలాంధ్ర-కోట: మండల పరిధిలోని ఉత్తమనెల్లూరు గ్రామంలో గల ప్రాథమి కోన్నత పాఠశాలలోని ఆఫీస్ గది దగ్ధమైనట్లు ఉపాధ్యాయులు గురువారం మండల విద్యాశాఖధికారి ద్వారా పోలీసులకు పిర్యాదు చేశారు. వేసవి సెలవుల్లో పాఠశాలకు ఉపాధ్యాయులు తాళాలు వేసుకునివెళ్లారు. అయితే బుధవారం పాఠశాలలో నిర్వహించనున్న సంసిద్ధత కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని ఆఫీస్ గదిని తెరిచి చూడగా గదిలోపల మొత్తం దగ్ధమైపోయి అందులోని ఐఎఫ్‌పిప్యానెల్ తోపాటు సంబంధిత వస్తువులు కూడా పూర్తిగా కాలిబుడిదై కనిపించాయి. దీంతో వెంటనే మండల విద్యాశాఖాధికారి మస్తానయ్యకు సమాచారం అందించడంతో ఉన్నతాధికారులు సూచనల మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సంఘటనపై విచారణ జరిపించాలని ఉపాధ్యాయులు పోలీసులను కోరారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-కార్వేటినగరం: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కత్తెరపల్లి నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ప్రధానోపాధ్యాయులు బి.చంగల్ రాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని సాధ్యమైనంతవరకు పర్యావరణానికి హాని కలిగించకుండా మట్టిలో కలిసిపోయే పదార్థాలను మాత్రమే వినియోగించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు చేపట్టారు. విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు కే.వాసుదేవ రెడ్డి విశ్వనాథ్ శ్రీనివాసులు సుజల భీమారావు చలపతిరావు అక్కారిబాబు మోహన్ మురళి మధు రవి తిరుమలేశన్, ప్రవీణ్ పాల్గొన్నారు.

కూటమి నాయకుల ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-చంద్రగిరి: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా చంద్రగిరి మండలంలోని తొండవాడ గ్రామంలో కూటమి నాయకులు మరియు గ్రామ సెక్రటరీ, వీఆర్వో గ్రామ సచివాలయం సిబ్బంది చేతుల మీదుగా వేప, నేరేడు కానుగ చెట్లను నాటి మట్టి వేసి నీరు పోశారు. అనంతరం కూటమి నాయకులు మాట్లాడుతూ మా చేతుల మీదుగా చెట్లు మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్ల ఆవరణంలో కానీ ఇంటి వెనకాల భాగం ఖాళీ స్థలాల్లో గాని, నేరేడు చెట్లు, ఉసిరికాయ చెట్లు, జామ చెట్లు, సీతాఫలం చెట్లు, వివిధ రకాల చెట్ల మొక్కలను ప్రతి ఒక్కరు నాటి పెంచాలంటూ నాయకులు కోరారు. అలాగే చెట్లను నాటడమే కాదు వాటి పర్యవేక్షణ పై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని కూటమి నాయకులు అన్నారు. చెట్ల పెంపకం ద్వారా పూర్తిస్థాయిలో పచ్చదనంతో పాటు సమృద్ధిగా ఆక్సిజన్ అందుతుందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నదంటూ కూటమి నాయుకులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ అధ్యక్షులు ఉమాపతి రెడ్డి, పులికంటి మోహన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు శంకర్ యాదవ్, భాస్కర్ రెడ్డి, యువ నాయకుడు బొందు మహేష్ రెడ్డి, కోటి రెడ్డి, విద్యా కమిటీ చైర్మన్ అయ్యప్ప, జనసేన సీనియర్ నాయకులు తపసి మురళి రెడ్డి, శేషగిరి, పంచాయితీ సెక్రటరీ, వీఆర్వో, పంచాయతీ సచివాలయం అధికారులు మరియు పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటిన కూటమి నాయకులు

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండల పరిధిలోని కుప్పాని గుంట వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం అని పురస్కరించుకొని గురువారం ఎఫ్ఆర్ఓ కే వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కూటమి నాయకులు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్, టిడిపి నాయకులు మేళం రవి యాదవ్, బిజెపి నాయకులు నటింపల్లి యువరాజు టిడిపి నాయకులు తిరుమల రెడ్డి స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు ఆర్ముగం రెడ్డిలు కలిసి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా ఎఫ్ఆర్ఓ వెంకటసుబ్బయ్య, తహసీల్దార్ నాగరాజు మాట్లాడుతూ మొక్కలు నాటడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. నాటిన మొక్కలను కాపాడాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. 200 మొక్కలను నాటారు, అందరూ ఆరోగ్యంగా ఉండాలని ఉద్దేశంతో మొక్కలు నాటాలన్నారు. ఎఫ్బి వోలు గంగులయ్య శ్రీనివాసులు దొరస్వామి వినోద్ సతీష్ అరుణ దేవి రహీన జగనాదం ఉన్నారు.

నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక త్యాగరాజావీధీ లోని శ్రీ కళ్యాణ వీరభద్ర స్వామి దేవస్థానములో రెడ్ సంస్థ ఆద్వర్యంలో ఇన్నర్ వీల్ ఆంధ్రమహిళా మండలి వారి సహకారంతో 37 మంది పేద వికలాంగులకు నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ దాతలుగా డాక్టర్ రోహిణి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర మహిళా మండలి కార్యదర్శి విష్ణువందన, ఇన్నర్ వీల్ క్లబ్ అధ్యక్షురాలు తనూజ, శశిరేఖా, రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస ఆచారి పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండాలి

బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రజలకు నాయకులు, కార్యకర్తలు నిత్యం అందుబాటులో ఉండాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ అన్నారు. పట్టణ 32 వ వార్డు రెవెన్యూ కాలనీలోని స్థానికులను ఆమె సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బొజ్జల బృందంమ్మ మాట్లాడుతూ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు మీ పరిధిలో జరిగే పనులు మీరు చేయాలని కాని పక్షంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకురావాలని వార్డులో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చొరవ చూపాలని తచారం చేయొద్దంటూ నాయకులకు కార్యకర్తలకు బొజ్జల బృందమ్మ సూచించారు ఈ కార్యక్రమంలో 32వ వార్డు ఇన్చార్జి పోలూరు శ్రీనివాసరెడ్డి బీసీ నాయకులు మునిరాజ యాదవ్ మైనార్టీ నాయకులు షేక్ షాబుద్దీన్, లోకేష్ ఆచారి, కళప్పరెడ్డి, హరి, చందు పట్టణ టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టూడెంట్ కిట్స్ పంపిణీ పర్యవేక్షకులుగా

రాష్ట్ర స్థాయి అదనపు డైరెక్టర్ అనురాధ

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుపతి జిల్లా వ్యాప్తంగా సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర దశ-1 (ఎస్ఆర్కెవిఎం-) పథకంలో భాగంగా విద్యార్థులకు సరఫరా చేయనున్న స్టూడెంట్ కిట్స్ పంపిణీ ప్రగతిపై రాష్ట్ర అబ్జర్వర్, డిప్యూటీ అదనపు డైరెక్టర్ అనురాధ జిల్లాలో పర్యటించారు. ఆమె చంద్రగిరి, రేణిగుంట, తిరుపతి రూరల్, తిరుపతి అర్బన్, ఏర్పేడు మండలాలలోని స్టాక్ పాయింట్లను సందర్శించి పంపిణీ క్రమాన్ని సమీక్షించారు. స్టూడెంట్ కిట్స్ లో కలిపిన వస్తువులు టెక్స్ట్ బుక్స్, వర్క్ బుక్స్, నోట్ బుక్స్, పిక్టోరియల్ డిక్షనరీ, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, పాఠశాల బ్యాగ్, బెల్ట్, షూస్, మూడు జతల యూనిఫామ్ క్లోత్స్ లను పరిశీలించారు. అనురాధ మాట్లాడుతూ ఈ ఏడాది సరఫరా చేసిన వస్తువులు గత సంవత్సరంతో పోల్చితే గణనీయంగా మెరుగైన నాణ్యత కలిగి ఉన్నాయని ముఖ్యంగా షూస్ మంచి ప్యాకింగ్‌తో, మన్నికగా ఉన్నాయని ప్రశంసించారు. షూలు, యూనిఫామ్స్ మాత్రమే తరలింపు దశలో ఉండగా, అవి కూడా సోమవారం నాటికి ప్రతి పాఠశాలకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని, రాష్ట్ర

స్థాయి అధికారులు పంపిణీ వ్యవస్థపై తగిన పర్యవేక్షణ చేస్తూ, నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ప్రతి మండల విద్యాశాఖ అధికారి తమ మండలానికి వచ్చిన కిట్స్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, నాణ్యత లోపాలుంటే వాటిని వెంటనే రిటర్న్ చేయాలని అన్నారు. ఈ పర్యటనలో ఏపీసీ గౌరీశంకర్, కమ్యూనిటీ మొబిలైజేషన్ ఆఫీసర్ సురేష్, మండల విద్యాశాఖ అధికారులు, సీఆర్పీలు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణమే భావితరాల భవిష్యత్తు: బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నేడు గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరుగు తుందని, అట్టి పరిస్థితులలో పర్యావరణ పరిరక్షణే భావిత రాల భవిష్యత్తు అని బొజ్జల బృందమ్మ అన్నారు. పట్టణం లోని 34వ వార్డులో తెలుగు దేశం పార్టీ నాయకులు గాండ్ల తెలికుల బిసి సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కల పంపిణీ కార్యక్రమానికి విశిష్ట ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణమే భావితరాల భవిష్యత్తు అని గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరుగుతుందని బృందమ్మ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయని, దీనివలన ఎప్పుడంటే అప్పుడు వర్షాలు పడుతున్నాయని, అందుకే పిల్లల భవిష్యత్తును కాపాడేందుకు మొక్కల పెంపకం పై చిన్నప్పటి నుంచే అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు గాలి చలపతి నాయుడు, డాక్టర్ గుమ్మడిపూడి దశరథ ఆచారి, పార్లమెంట్ రైతు ఉపాధ్యక్షులు ప్రకాష్ నాయుడు, తొట్టంబేడు మాజీ మండల అధ్యక్షులు గాలి మురళి నాయుడు, పేట బాలాజీ రెడ్డి, మాజీ కౌన్సిలర్ మోహన్ గౌడ్, బిసి సెల్ అధ్యక్షులు పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాళ్ళప్ప రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, నాగరాజు రెడ్డి, ఆర్ముగం, మురళి రెడ్డి, వజ్రం కిషోర్, వెంకటేష్ ప్రకాష్, ముని రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్ రవీంద్రబాబుకు ఎమ్మెల్యే సత్కారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ రవీంద్ర బాబు జన్మదినాన్ని పురస్కరించుకుని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఊరందరూ గ్రామంలోనే ఎమ్మెల్యే స్వగృహంలో గురువారం జరిగిన కార్యక్రమంలో రవీంద్రబాబును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు, కన్నలి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పుకు జగన్ వెన్నుపోటు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును వెన్నుపోటు పొడిచేలా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీరు ఉందని టీడీపీ బీసీ విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్‌రావు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజా తీర్పును జగన్‌మోహన్‌రెడ్డి విద్రోహదినంతో పోల్చడంపై తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. నాసిరకం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడి ప్రజా సొమ్మును దోచుకున్నాడన్నారు. మూడు ముక్కలాట పేరుతో రాష్ట్ర రాజధాని అమరావతిని నాశనం చేయాలని చూశాడని తెలిపారు. 33వేల ఎకరాలను రాజధానికి ఇచ్చిన రైతులను, ప్రజలను మోసం చేశాడనానరు. ఇక మెగగా డీఎస్సీ పేరుతో ఉపాధ్యాయ అభ్యర్థులను తడి గుడ్డతో గొంతు కోశారన్నారు. ఐదు సంవత్సరాలలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదన్నారు. అంతే కాకుండా ప్రజలను అనేక రకాలుగా మోసం చేశారన్నారు. దీంతో ప్రజలు తమతీర్పుతో వైసీపీని బంగాళాఖాతంలో కలిపేశారని తెలిపారు. జగన్‌రెడ్డి రక్తచరిత్రకు సమాధి కట్టి బడుగు బలహీన వర్గాలకు పూర్వపు స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను ప్రజలు జూన్4 తిరిగి తెచుకున్న రోజు అన్నారు.

బంగారు తిరుచ్చిపై ఊరేగిన సూర్యనారాయణ స్వామి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి అనుబంధ ఆలయంలో కొలువైన శ్రీ సూర్యనారాయణ స్వామి వారు గురువారం బంగారు తిరుచ్చి వాహనంపై తిరు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి జన్మనక్షత్రం హస్త నక్షత్రము సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి నిత్య కైంకర్యాలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సూర్యనారాయణ స్వామి వారిని సర్వాంగ సుందరంగా అలంకరించి తిరుచ్చి పై కొలువుదీర్చారు. అనంతరం విశేషాలంకరణలో విరాజిల్లుతున్న స్వామివారు తిరుచ్చి పై కొలువుదీరి నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు అభయప్రదానం చేశారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో దేవరాజులు, ఇన్స్పెక్టర్లు భాస్కర్ నాయుడు, చలపతి, సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలి

7వ అదనపు జిల్లా జడ్జి వెంకట నాగ పవన్

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణంలోని కోర్టు ప్రాంగణంలో మండల లీగల్ సర్వీసెస్ కమిటీ గూడూరు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా 7వ అదనపు జిల్లా జడ్జి కె.వెంకట నాగ పవన్, సీనియర్ సివిల్ జడ్జి బి.రాజేష్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి.సులోచన రాణి చేతుల మీదుగా కోర్టు ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి వెంకట నాగ పవన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ జనరల్ సెక్రెటరీ ఎంవి. కృష్ణయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఏ.కోటేశ్వరరావు, పానల్ లాయర్ అరవ పార్వతయ్య, షేక్ మహబూబ్ బాషా, అబ్దుల్ కలాం ట్రస్ట్ అధ్యక్షులు తాజుద్దీన్, లోక్ అదాలత్, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

వంశీ కళాశాల విద్యార్థినికి ప్రతిభా అవార్డు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పట్టణంలోని వంశీ కళాశాలలో విద్యను అభ్యసించిన షేక్ ఆసిఫాకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిభపురస్కారం లభించింది. ఇంటర్మీడియట్ సీఈసీ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాల్లో వెయ్యికి 945 మార్కులు సాధించింది. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించి ఆసిఫాకు అవార్డు రావడంతో కళాశాల కరస్పాండెంట్ రవీంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీకాంత్ శర్మ అభినందించారు.

ఆగమోక్తంగా గురుదక్షిణామూర్తికి ప్రత్యేకపూజలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో గురుదక్షిణామూర్తికి గురువారం ఆగమోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా గురుదక్షిణామూర్తికి పలు రకాల అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించి ధూప దీప నైవేద్యాలు సమర్పించారు. భక్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మనం - వనం కార్యక్రమం

విశాలాంధ్ర-నాయుడుపేట: తిరుపతి జిల్లా నాయుడుపేటలోని ఏఎల్సి రూమ్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన మనం – వనం కార్యక్రమంలో మొక్కలను నాటడమే కాకుండా ఆ మొక్కలను క్షేమంగా పెంచుతూ వాటి ఎదుగు దలకు తోడ్పడే విధంగా మెప్మా సభ్యులను ఏర్పాటు చేయడం జరిగిం దని తెలియజేస్తున్న నాయుడుపేట మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులుల్లా, ఈ కార్యక్ర మంలో నాయుడుపేట మున్సిపాలిటీ సిబ్బంది మెప్మా సిబ్బంది సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

వీధి స్థలం ఆక్రమించారు - దారి చూపాలి

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని పెద్దపాలివేడు గ్రామానికి చెందిన దళితులు గురువారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు ఈ సందర్భంగా దళితులు మాట్లాడుతూ దళితవాడ నుంచి గ్రామంలోకి వెళ్లి వీధికి ఇరువైపులా ఉన్న దారికి సంబంధించిన భూమిని గ్రామంలోని కొందరు ఆక్రమించుకొని వారి పంట పొలాలలోకి స్వాధీనం చేసుకుంటున్నారన్నారు. భూమి ఆక్రమించుకోవడంతో అదే భూమిలో ఉన్న పంట కాలువకు ఆ దారిలో ఉన్న బోరు వద్దకు వెళ్లలేని పరిస్థితి అన్నారు. ఆక్రమణకు గురైన భూమిని సర్వే చేయాలని తహసిల్దార్ శ్రీదేవి కి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ సంబంధిత వీఆర్ఓ, సర్వేయర్ ద్వారా సర్వే చేస్తామని దళితులకు హామీ ఇచ్చారు.

భవిష్యత్తు తరాల కోసం ప్రతి ఒక్కరు చెట్లను బాధ్యతగా పెంచాలి

విశాలాంధ్ర- ఓజిలి: భవిష్యత్ తరాల కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా చెట్లు పెంచాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన గురువారం మండల కేంద్రమైన ఓజిలి స్త్రీ శక్తి కార్యాలయం ఆవరణములో ఎంపీడీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని వనం మనం మరియు హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమంలో పాల్గొని చెట్లు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడతాయని ఆయన తెలియజేశారు, ఎంపీడీవో విజయలక్ష్మి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకో లేకపోతే అది ప్రజల ఆరోగ్యం, వారి జీవన విధానం ప్రమాదంలో పడుతుందన్నారు అందువల్ల సహజ వనరులను రక్షించుకోవడం, కాలుష్యాన్ని నివారించడం అందరి కర్తవ్యం అన్నారు. పర్యావరణం వల్ల స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందుతుందన్నారు. అందువల్ల ప్రతి ఒక్కరు బాధ్యతగా మనకోసం, మన భావితరాల కోసం చెట్లను పెంచాలన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రవీందర్ రెడ్డి, మల్లిరెడ్డి ఏపీవో చిన్నయ్య, ఏపిఎం పద్మమ్మ, ఉపాధి హామీ సిబ్బంది, పొదుపు సంఘం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు: పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి,హరితాంధ్రప్రదేశ్ కు తోడ్పడాలని ఎమ్మెల్యే సునీల్ కుమార్ తెలియజేశారు. గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ ప్రాంతంలో ఉన్న పార్కులో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పురపాలక సంఘం ఆధ్వర్యంలో హరితాంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే సునీల్ కుమార్ పాల్గొన్నారు .ఆయన చేతులమీదుగా మొక్కలను నాటారు.అనంతరం పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకొని మొక్కలు నాటి హరితాంధ్రప్రదేశ్ కు తోడ్పడాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ సారథ్యంలో గూడూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , తెలుగుదేశం పార్టీ నాయకులు శీలం కిరణ్ కుమార్,పులిమి శ్రీనివాసులు,గుండాల భారతి, రహీం, దాసరి రాంప్రసాద్ యాదవ్, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణ అవసరం

సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకట నాగరాజు

విశాలాంధ్ర-సత్యవేడు: భవిష్యత్తు తరాల కోసం పర్యావరణ పరిరక్షణ అవసరమని సత్యవేడు జ్యుడీషియల్ కోర్టు న్యాయమూర్తి వెంకటనాగరాజు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ పరిపాలన అధికారి త్రివిక్రమరావు ఆధ్వర్యంలో జరిగిన వన మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యాయమూర్తి వెంకటనాగరాజు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే అది ప్రజల ఆరోగ్యం వారి జీవనం ప్రమాదంలో పడుతుందన్నారు. అందువల్ల సహజ వనరులను రక్షించుకోవడం, కాలుష్యాన్ని నివారించడం అందరి కర్తవ్యం అన్నారు. పర్యావరణం వల్ల స్వచ్ఛమైన గాలి, నీరు, ఆహారం అందుతుందన్నారు. ప్రతి ఒకరు చెట్లు నాటడం ద్వారా పర్యావరణంపై మంచి ప్రభావం చూపుతుందన్నారు. ప్రధానంగా కార్బన్ డయాక్సైడ్ వంటి విషవాయులను చెట్లు పీల్చుకొని మానవ మనుగడకు అవసరమైన ఆక్సిజన్‌ను విడుదల చేస్తాయన్నారు. పర్యావరణాన్ని కాపాడటానికి అందరూ తమ వంతు కృషి చేయాలి అన్నారు.అంతకుమునుపు న్యాయమూర్తి వెంకటనాగరాజు స్థానిక కోర్టు ప్రాంగణంలోనూ, మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోనూ వేప, నేరేడు, కానుగ వంటి మొక్కలను నాటి నీరు పోశారు.ఇదే తరహాలో స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో అటవీశాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా టిడిపి మండలాధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి,మాజీ మండలాధ్యక్షుడు పరమశివం, మాజీ ఎంపీపీ మస్తాన్, షణ్ముగం, శశి మోహన్ నాయుడు, ఎంఎం రవి, బిజెపి నేతలు మునికృష్ణయ్య, బండారు మోహన్ బాబు,ఎంఈఓ టు ఉష, అటవీ శాఖ ఎఫ్ బిఓలు వేణుగోపాల్, నాగేశ్వరరావు, పోలయ్య,ఏబిఓ షణ్ముఖం తదితరులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో టిడిపి నేతలు దాదాపు 50 మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో తహసిల్దార్ రాజశేఖర్, మండల పరిషత్ విస్తరణాధికారి తరుణాకర్ రెడ్డి,పిఆర్ ఏఈ ఇబ్రహీం ఖాన్,హౌసింగ్ ఏఈ భానుప్రకాష్,ఎంఈఓ రవి పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసమే చెట్లు నాటే కార్యక్రమం

విశాలాంధ్ర- పుత్తూరు : నగరి నియోజకవర్గం శాసనసభ్యులు గాలి భాను ప్రకాష్ ఆదేశాల మేరకు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుత్తూరు మండలంలోని గోపాలకృష్ణాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పోరేషన్ డైరెక్టర్. గంజి మాధవయ్య మాట్లాడుతూ నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా.ప్రతి ఒక్కరం మొక్కలను నాటుదాం. భూతాపాన్ని తగ్గించుకుందాం పుడమి తల్లిని కాపాడుకుందాం ఆకుపచ్చని ఆంధ్రప్రదేశ్ ను నిర్మించుకుందాం.ప్రతి ఒక్కరు వారి వారి ఇండ్ల ఆవరణంలో కానీ ఇంటి వెనకాల భాగం ఖాళీ స్థలాల్లో.గాని,నేరేడు.చెట్లు ,ఉసిరికాయ చెట్లు, జామ చెట్లు, సీతాఫలం చెట్లు, వివిధ రకాల చెట్ల మొక్కలను ప్రతి ఒక్కరు నాటి పెంచాలంటూ ప్రజలను కోరారు.అలాగే చెట్లను నాటడమే కాదు వాటి పర్యవేక్షణ పై కూడా శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. చెట్ల పెంపకం ద్వారా పూర్తిస్థాయిలో పచ్చదనంతో పాటు సమృద్ధిగా ఆక్సిజన్ అందుతుందని పేర్కొన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం చెట్లు నాటే కార్యక్రమాన్ని.ఘనంగా.నిర్వహిస్తున్నదంటూ ఆయన అన్నారు ఈ.కార్యక్రమంలో.ఏపీవో.ఎంపీడీఓ.రూరల్ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, అమర్నాథ్, మోహన్ రాజు,కరుణ యాదవ్, మహేష్, సుబ్బు,తదితరులు పాల్గొన్నారు.

మొక్కల పెంపకంతో పర్యావరణం పరిరక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మొక్కలు పెంపకంతో పర్యావరణం పరిరక్షించుకోవచ్చని ఆదరం సర్పంచ్ భారతి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని గురువారం కేవీబీపురం మండలం కొండల్లో ఆదరం వద్ద ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి భారతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కల పెంపకంతోనే వాతావరణ కాలుష్యం నివారించవచ్చన్నారు. ప్రగతి సంస్థ ప్రాజెక్ట్ కో-ఆర్డినేటర్ గిరీష్ మాట్లాడుతూ నానాటికి చెట్లు అంతరించిపో వడంతోనే వాతావరణ కాలుష్యం ఏర్పడుతోందన్నారు. ప్రగతి కో-ఆర్డినేటర్ ప్రభాకర్ మాట్లాడుతూ చెట్లు విచ్చలవిడిగా నరికి వేయడంతో వర్షాలు రాక భూగర్భ జలాలు అంతరించిపోతు న్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్ గుణశేఖర్, రత్నం,పాఠశాల కమిటీ చైర్మన్ సురేఖ గ్రామస్తులు పాల్గొన్నారు.

లారీలు,ట్రిప్పర్లు

పట్టణంలోకి ప్రవేశాన్ని అనుమతించం

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు పట్టణ పరిధిలోకి లారీలు, ట్రిప్పర్ల ప్రవేశాన్ని జూన్ 6వ తేదీ నుంచి అనుమతించమని స్థానిక పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళినాయుడు పేర్కొన్నారు. పట్టణంలో జూన్ 11, 12వ తేదీల్లో జరగనున్న గంగ జాతరను పురస్కరించుకుని గురువారం సర్కిల్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన పలు అంశాలను ప్రస్తావించారు. గంగజాతర ప్రశాంత వాతావర ణంలో నిర్వహించడానికి పట్టణంలో ట్రాఫిక్ అంతరాయాలు తలెత్తకుండా సత్యవేడు మీదుగా తమిళనాడుకు వెళ్లే భారీ వాహనాలను ఇతర మార్గాల ద్వారా మళ్లిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా శ్రీకాళహస్తి మార్గం నుంచి వచ్చే లారీలు,సరుకు రవాణా వాహనాలను చెరివి, పాలగుంట క్రాస్ వద్ద మళ్లిస్తున్నట్టు చెప్పారు. అదేవిధంగా తమిళనాడు నుంచి వచ్చే వాహనాలను దాసుకుప్పం ప్రాంతం వద్ద వెనక్కి తిప్పి పంపుతామన్నారు. దీంతోపాటు చెన్నై మార్గంలో మాదర్ పాకం క్రాస్ వద్ద వాహనాలను మళ్లిస్తామన్నారు. ఈ మూడు ప్రాంతాల్లోనూ పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి భారీ వాహనాలు సత్య వేడు వైపు రాకుండా డైవర్షన్ చేయనున్నట్లు ఆయన వివరించారు. ఆకతాయిల కదలికలపై పోలీసు డ్రోన్ కెమెరాతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇప్పటికే పాత కేసులు, పోలీసు స్పెషల్ బ్రాంచ్ అందించిన నివేదిక ఆధారంగా ఆకతాయిల జాబితాను సిద్ధం చేస్తున్నామన్నారు.వీరందరికీ ముందుగానే కౌన్సెలింగ్ నిర్వహించడం, బైండ్ఓవర్ కేసులు ఉంటుందన్నారు. ప్రధానంగా గంగ జాతరలో ఆకతాయిల వ్యవహార శైలి వారి కదలికలపై డేగ కన్ను పెట్టడానికి ప్రత్యేక పోలీసు బృందాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన స్పష్టం చేశారు. దీంతోపాటు ఆకతాయిల మొబైల్స్ ఫోన్ నెంబర్లను కూడా ట్రాక్ చేస్తామన్నారు. పట్టణంలో గంగజాతర సాంప్రదాయ బద్ధంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి పోలీస్ శాఖ తరపున అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన స్పష్టం చేశారు.

అక్కరపాకలో వేమాలమ్మ ఊరేగింపు

విశాలాంధ్ర-దొరవారిసత్రం: దొరవారి సత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామంలో వెలసిన శ్రీ మొలక వేమాలమ్మ తల్లి ఊరేగింపు కార్యక్రమాని గురువారం ఏర్పాటు చేశారు. రెండు రోజులు నుండి నూతనంగా ఏర్పాటు చేసిన వేమాలమ్మ దేవస్థానం వద్ద ప్రత్యేక పూజలను ఏర్పాటు చేశారు.ఈ పూజలలకు అక్కరపాక, పొలిరెడ్డి పాళ్లెం, గొల్లపాళ్లెం, ముతరాశిపాళ్లెం గ్రామస్థులు పాల్గొన్నారు. వీరే కాకుండా తమిళనాడు,తిరుపతి, నెల్లూరు, గూడూరు, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట, నాయుడుపేట తదితర ప్రాంతాల నుండి వేలాది మంది భక్తులు ఇక్కడికి వచ్చి వారి కానుకలను సమర్పించి కోరికలను తీర్చుకుంటున్నారు.

పిల్లలు వేసవి విజ్ఞాన తరగతులలో పాల్గొని

సృజనాత్మకతను పెంపొందించుకోవాలి

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక అన్నమయ్య సర్కిల్లోని గ్రేడ్ 1 ప్రభుత్వ గ్రంథాలయం తిరుపతి నందు గ్రంథాలయాధికారి జె.శివ ప్రసాద్ అధ్యక్షతన వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు వేడుకలు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కె. శంకరయ్య, మండల విద్యాధికారి, తిరుపతి (గ్రామీణ మండలం) మరియు యస్.హరి ప్రసాద్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, తిరుపతి మరియు డాక్టర్ కె.కిశోర్ కుమార్, ప్రముఖ మానసిక వైద్యులు, ఇందిరా హాస్పిటల్, తిరుపతి వారు హాజరు అయ్యారు. నద్ది నారాయణ, ఇంపాక్ట్ ట్రైనర్ సభాధ్యక్షత వహించారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన శంకరయ్య, మండల విధ్యాధికారి మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారానే తాను ఈ స్థాయికి చేరానని, కావున పిల్లలు చిన్నతనం నుంచే పుస్తక పఠనం అలవర్చుకోవాలని, పుస్తక పఠనం వల్లనే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చని మరియు గ్రంథాలయంలో జరిగే ఈ ఉచిత వేసవి విజ్ఞాన తరగతులకు పిల్లల హాజరు అవడం వలన వారిలో సృజనాత్మకతను పెంపొందించుకునేందుకు దోహదపడతాయని తెలిపారు.మరొక ముఖ్య అతిధి డాక్టర్ కె.కిశోర్ కుమార్, ప్రముఖ మానసిక వైద్యులు మాట్లాడుతూ గ్రంథాలయం జీవన బృందావనమని, గ్రంథాలయాన్ని ఎంత చక్కగా వినియోగించుకుంటే అంత గొప్పగా జీవితంలో రాణిస్తారన్నారు. యస్.హరి ప్రసాద్, డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గ్రంథాలయ శాఖ వారు ఉచితముగా నిర్వహించే ఈ వేసవి విజ్ఞాన తరగతులను వీలైనంత ఎక్కువ మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని సద్వినియోగించుకోవాలన్నారు. తదనంతరం వేసవి విజ్ఞాన తరగతులలో నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు శ్రీ కె.శంకరయ్య, మండల విధ్యాధికారి, యస్.హరి ప్రసాద్ డిప్యూటీ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్, డాక్టర్ కె.కిశోర్ కుమార్ గారు బహుమతుల ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో నద్ది నారాయణ, ఇంపాక్ట్ ట్రైనర్, తహసున్నిస బేగం, ఉయ్ సపోర్ట్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, డాక్టర్ పి.గోపాల్, ఇంగ్లీషు ట్రైనర్, గాయత్రి దేవి, అర్చన, డాక్టర్ సోము ఉమాపతి, గ్రంథాలయ సిబ్బంది గోవిందు, రమణమ్మ విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు, పాఠకులు పాల్గొన్నారు.

చిత్తూరులో రెండు దుకాణాల్లో చోరీ

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని జండా మాను వీధిలో బుధవారం రాత్రి రెండు దుకాణాల్లో చోరీ జరిగింది. ముందుగా స్టీల్ సామాన్లు దుకాణంలోకి చొరబడిన దొంగలు , దాని పక్కనే ఉన్న చిన్న జువెలరీ షాప్ లోకి వెళ్లి చోరీకి పాల్పడ్డారు. ముందుగా పక్కా ప్రణాళికతో స్టీల్ సామాన్ల షాపులోకి చొరబడిన దొంగలు అక్కడ ఉన్న సీసీ కెమెరాలు ధ్వంసం చేసి ఆ షాప్ లో ఉన్న సుమారు రెండు లక్షల నగదును, తదుపరి నిచ్చినతో పక్కనే ఉన్న జువెలరీ షాప్ లోకి వెళ్లి అందులో ఉన్న సుమారు 180 గ్రాముల బంగారు నగలను చోరీ చేశారు. గురువారం సమాచారం అందుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. జిల్లా ఎస్పీ మణికంఠ చందోల్ సంఘన స్థలాన్ని పరిశీలించి త్వరలోనే దొంగలను పట్టుకుంటామని తెలిపారు. ఈ సంఘటనపై టూ టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కళాశాలలో మొక్కలు నాటిన ప్రిన్సిపాల్

విశాలాంధ్ర-చౌడేపల్లి : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల చౌడేపల్లి నందు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటటం జరిగింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయప్రకాశ్ మాట్లాడుతూ మానవుడి మనుగడకు చెట్లు ప్రాణాధారం అని ప్రతి ఒక్కరూ చెట్లు నాటలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యన్.యస్.యస్. ఇంచార్జ్ బాలాజీ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి :ఎమ్మెల్యే గురజాల

విశాలాంధ్ర -చిత్తూరు, పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని చిత్తూరు ఎం ఎల్ ఏ గురజాల జగన్ మోహన్ తెలిపారు. గురువారం చిత్తూరు ఫారెస్ట్ వెస్ట్ రేంజ్ కు సంబంధించి మురకంబట్టు సమీపంలో గల నీవా నగరవనంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం- 2025 కార్యక్రమానికి డిఎఫ్ఓ భరణితో కలసి చిత్తూరు ఎం ఎల్ఏ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా రహదారి పక్కన మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా అధికారులు, మహిళలు, విద్యార్థులతో ఎమ్మెల్యే ప్రపంచ పర్యావరణ దినోత్సవం వన మహోత్సవం - 2025 ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆకుపచ్చని ఆశయాలతో స్వచ్ఛ హరితాంధ్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం వనమహోత్సవం-2025లో భాగంగా ప్రతి విద్యార్థి తమ పాఠశాల కళాశాలలో మొక్కలను నాటాలని కోరారు. పర్యావరణ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని అందించడం కోసం, స్వచ్ఛమైన వాతావరణంలో జీవించడం కోసం మొక్కలు విరివిగా పెంచాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలు నాటి పెంచాలన్నారు. డిఎఫ్ఓ భరణి మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వనమహోత్సవం-2025లో భాగంగా వర్షాకాలం ప్రారంభమయ్యే సమయానికి రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో 30 లక్షల మొక్కలు నాటడం ప్రధాన లక్ష్యంగా జిల్లా అటవీ శాఖ పని చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని కోరారు. ప్లాస్టిక్ వాడకం వలన భూ కాలుష్యం పెరుగుతున్నదన్నారు. ప్లాస్టిక్ తో పాటు ఒక్కసారి వాడి పడేసే వస్తువుల వినియోగం తగ్గించడం ద్వారా భూ కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణాన్ని రక్షించవచ్చన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు,ఆర్ వి ఎస్ కాలేజీ విద్యార్థులు,రెయిన్ బో ఇంటర్నేషనల్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన తరగతులు

విశాలాంధ్ర - వి. కోట: మండలంలోని శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ ఏడాది ఏప్రిల్ 22 వ తేది మొదలైన తరగతుల్లో పాల్గొన్న విద్యార్థులు వివిధ అంశాలలో చూపిన ప్రతిభను గ్రంథాలయ సిబ్బంది ప్రశంశించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో నిర్వహించిన ఈ ముగింపు తరగతుల కార్యక్రమంలో వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల సబ్ ఇన్స్పెక్టర్ జావీద్ బాషా మాట్లాడుతూ పిల్లలు చిన్నప్పటినుంచి పుస్తకాలు చదివే అలవాటు పెంచుకోవాలని సూచించారు. చదువు ద్వారా వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుంది అని అన్నారు.కళాభారతి అధ్యక్షులు డా. వి. రఘుపతి మాట్లాడుతూ, ప్రతి రోజు గ్రంథాలయం వద్దకు వస్తే జ్ఞానం పెంచుకోవచ్చని అన్నారు. గ్రంథాలయం ప్రతి విద్యార్థికి అద్భుతమైన వనరుల కేంద్రం అని అన్నారు. గ్రంథాలయ సిబ్బంది మహమ్మద్ వహబ్, విద్యార్థులు మరియు పాఠకులు పాల్గొన్నారు.

పర్యావరణం కాపాడుకుందాం

-బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భావితరాల బాగు కోసం పర్యావరణం కాపాడుకుందామని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తల్లి బొజ్జల బృందమ్మ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణం 34 వ వార్డులో టీడీపీ గాండ్ల తెలికుల సాధికార సమితి రాష్ట్ర సభ్యులు కన్నావరం హరిబాబు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణం దినోత్సవం పురస్కరించుకుని గురువారం మొక్కలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్లోబల్ వార్మింగ్ కారణంగా కాలుష్యం విపరీతంగా పెరుగుతోందన్నారు. పర్యావరణంలో పెను మార్పులు వస్తున్నాయని ఈ కారణంగా రుతువులు తప్పి వర్షాలు పడుతున్నాయన్నారు. పర్యావరణం రక్షించుకోవడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గాలి చలపతి నాయుడు, డాక్టర్ గుమ్మడిపూడి దశరథ ఆచారి, ప్రకాష్ నాయుడు, గాలి మురళి నాయుడు, పేట బాలాజీ రెడ్డి, మోహన్ గౌడ్, పోలూరు శ్రీనివాసులు రెడ్డి, కాళ్ళప్ప రెడ్డి, ఎమ్మెస్ రెడ్డి, నాగరాజు రెడ్డి, ఆర్ముగం, మురళి రెడ్డి, వజ్రం కిషోర్, వెంకటేష్, ప్రకాష్, ముని రాజా యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం

రాష్ట్ర ఉపాధ్యక్షులుగా లక్ష్మీపతి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మూడవసారి అటవీ క్షేత్రాధికారి ఎన్. లక్ష్మీపతి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి రామచంద్రరావు ప్రకటిం చారు. విజయవాడ ఎస్ఎస్ కన్వెన్షన్లో గురువారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికలలో రాష్ట్ర అధ్యక్షులుగా కె.ఆర్. సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శిగా నాగసాయి, కోశాధికారిగా రామారావులను ఏకగ్రీవంగా ఎన్నిక కాబడ్డారన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్య కుమార్, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్, శాసనమండలి సభ్యులు రాజశేఖర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ ఎన్నిక ఉపఎన్నికల అధికారిగా భుజంగరావు, పరిశీలకులుగా ఆయుష్ వ్యవహరించారన్నారు.

వృద్ధాశ్రమము నూతన భవనానికి శంకుస్థాపన

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలంలోని మన్నేముత్తేరి గ్రామంలో సాయిసేవ వృద్ధాశ్రమము వ్యవస్థాపకులు పట్నం మస్తాన్ బాబు ఆధ్వర్యంలో సభ్యులు టి.లీలప్రభ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు బి.గురుమూర్తి, వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ వృద్ధుల నూతన శాశ్వత భవనమునకు స్థలదాతలు మెంటా నరసింహారావు, లక్ష్మీ కుమారి చేతుల మీదుగా శంకుస్థాపన ఘనంగా జరిపారు. అనంతరం తిరుపతి జిల్లా వాసవి మహిళా మండలి అధ్యక్షురాలు కాకుమాని సావిత్రి తన కుటుంబ సభ్యుల సహకారంతో మరోసారి తన దాతృత్వాన్ని చాటుకుంది. నూతన శాశ్వత భవనానికి ఆమె వంతు 30వేలు నగదును మస్తాన్ కు అందించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వేనాటి ధనుంజయ రెడ్డి మాట్లాడుతూ సేవల్లో పలు రకాలు ఉన్నాయి. అందులో అత్యుత్తమైనది వృద్ధులకు సేవ చేయడం మస్తాన్ దాన్ని ఎంచుకోవడం అభినందనీయమన్నారు. అలాగే పలువురు మాట్లాడుతూ వృద్ధులకు మస్తాన్ చేసే సేవలను కొనియాడుతూ వృద్ధాశ్రమం ఇంకా అభివృద్ధి చెందాలని కోరారు. ఈ సందర్భంగా మస్తాన్ మాట్లాడుతూ వారి ఇళ్ళుని మించిన సదుపాయాలతో వృద్ధాశ్రమం నిర్మించాలని వారి ధ్యేయమన్నారు. వృద్ధాశ్రమానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.పరుచూరి సుబ్రహ్మణ్యం, విజయ్ కుమార్, పసుపులేటి ఉష దంపతులు, ఐతా శ్రీధర్, కాకి శ్రీరామమూర్తి, సాయిరాం, భగవాన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్‌కు కలియుగ దైవం వెంకన్న, ముక్కంటి తీర్థ ప్రసాదాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ మీడియా అకాడమీ ఛైర్మన్‌గా గురువారం సీనియర్ పాత్రికేయులు, ఇండియన్ జర్నలిస్టు యూనియన్‌జాతీయ కార్యవర్గ సభ్యులు ఆలపాటి సురేష్ విజయవాడలోని రాఘవాచారి ప్రెస్ అకాడమీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనను ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు ఎండి ప్రసాద్ శేష వస్త్రంతో సత్కరించి కలియుగ దైవం వెంకన్న తీర్థ ప్రసాదాలను అందజేశారు. అదేవిధంగా ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ డాక్టర్ కోటేశ్వరబాబు మర్యాదపూర్వకంగా కలిశి. ఆయనను ముక్కంటి శేషవస్త్రంతో సత్కరించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు.

ముక్కంటి సేవలో గవర్నర్ కార్యదర్శి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని గురువారం ఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గవర్నర్ కార్యదర్శి డాక్టర్ హరి జవహర్‌లాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దక్షిణ గోపురం వద్ద ఈవో బాపిరెడ్డి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

జీవితంలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక

విశాలాంధ్ర-చిత్తూరు: రాబోయే తరాల వారికి మంచి వాతావరణాన్ని అందించడం కోసం ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలు నాటాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో భాగంగా గురువారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణ నందు మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ రాబోయే తరాల వారికి మంచి వాతావరణాన్ని అందించడం కోసం ప్రతి ఒక్కరు ఇంటి వద్ద మొక్కలు నాటాలన్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి భారతి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచ పర్యావరణ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటడం జరిగిందని తెలిపారు. ప్లాస్టిక్ ఒక భాగం అయిపోయిందని, ప్రతి రోజు ప్లాస్టిక్ వాడకం తప్పలేదని పర్యావరణాన్ని కాపాడడానికి ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా తగ్గించాలన్నారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం లో భాగంగా మొక్కలు నాటి వాటి సంరక్షణ తీసుకొంటామని, ప్లాస్టిక్ వాడమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి అందరి చేత ప్రతిజ్ఞ చేయించారుఈ కార్యక్రమంలో జిల్లా పర్యావరణ పరిరక్షణ శాఖ అధికారులు రాజశేఖర్, కుమార్, జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక కారిడార్

పెండింగ్ పనులు పూర్తి చేయండి

కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తొట్టంబేడు: వైజాగ్ చెన్నై, బెంగళూరు చెన్నై పారిశ్రామిక కారిడార్ పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. తొట్టంబేడు, బుచ్చినాయుడు కండ్రిగ మండలాల్లో వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులలో భాగమైన ఇండస్ట్రియల్ కారిడార్ కు సంబంధించిన వాటర్ పైప్ లైన్ పనులు, క్లస్టర్ రోడ్లు పనులను ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డితో కలిసి గురువారం కలెక్టర్ వెంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ అభివృద్ధి పనులకు సంబంధించిన వాటర్ పైప్ లైన్ పెండింగ్ పనులు, క్లస్టర్ రోడ్లు పనుల త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. చెన్నై- బెంగళూరు ఇండస్ట్రియల్ కారిడార్ ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ ప్రక్రియ పూర్తి అయ్యిందని... పెండింగ్‌లో ఉన్న పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డి.జెడ్.ఎం పురోషోత్తం, సర్వేయరు సతీష్, సంబంధిత మండలాల తహసీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

యధేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు

అడ్డు అదుపు లేకుండా ఇసుకాసురుల ఆగడాలు
చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-రేణిగుంట: ఎల్లమండ్యం పంచాయతీ పరిధిలోని పిల్ల పాలెం సమీపంలో ఉన్న స్వర్ణముఖి నదిలో ప్రతిరోజు యదేచ్ఛగా ఇసుక అక్రమ తవ్వకాలు జరుగుతున్న చోద్యం చూస్తున్న అధికారులు. మండలంలో రోజురోజుకు ఇసుకాసురుల ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా నిత్యం జెసిబి లతో లోడి ట్రాక్టర్లతో తరలిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. గాజుల మండ్యం పోలీస్ స్టేషన్ కు ఒక కిలోమీటర్ దూరంలోనే ఇదంతా జరుగుతుండడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఇది ఇలా ఉంటే ఈ ఇసుక ట్రాక్టర్లు ప్రతిరోజు రాంగ్ రూట్లో వస్తుండడంతో వాహనదారులు వారి ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని వెళ్ళాల్సిన పరిస్థితి వస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దీని పైన తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

పర్యావరణ పరిరక్షణతోనే మానవమనుగడ సాధ్యం

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- ప్లాస్టిక్ భూతం నుండి పంచ భూతాలను కాపాడుకుందాం: ఛైర్‌పర్సన్ సుగుణమ్మ
- మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం: కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర-తిరుపతి: పర్యావరణ పరిరక్షణ తోనే భవిష్యత్తులో మానవ మనుగడ సాధ్యమవుతుందని, ఇందుకోసం మొక్కలు పెంచాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో సీతమ్మ రోడ్డు నందు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ, కమిషనర్ ఎన్.మౌర్య, అర్బన్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ విజయకుమార్, నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు సదా శివం, డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ, కార్పొరేటర్ దూదికుమారిలు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధ్యాత్మిక క్షేత్రం అయిన తిరుపతిలో పర్యావరణ పరిరక్షణ కొరకు అన్ని చర్యలు చేపడుతున్నామని అన్నారు. 5090 మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టామని అన్నారు. నాటిన మొక్కలను యువకులు, మహిళలు దగ్గరుండి కాపాడుకోవాలనీ అన్నారు. బీట్ ప్లాస్టిక్ పొల్యూషన్ థీమ్‌తో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహించుకుంటు న్నామని, ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ కు ప్రజలు దూరంగా ఉండాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ పొల్యూషన్ తగ్గింపులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం విధించారని ఆయన తెలిపారు. ప్లాస్టిక్ వినియోగంతో ప్రజల ఆరోగ్యంతో పాటు జంతువుల ఆరోగ్యం దెబ్బతింటోందని ఆయన చెప్పారు. కాబట్టి ప్రజలు ప్లాస్టిక్ వినియోగానికి దూరంగా ఉండాలని ఆయన కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు హరితాంధ్రప్రదేశ్ సాధనకు కృషి చేస్తున్నారని మనందరం వారికి సహకరించాలని పిలుపునిచ్చారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్మన్ సుగుణమ్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తోందని అన్నారు. ప్లాస్టిక్ రహిత నగరాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఈ సంవత్సరం థీమ్ ను అందరూ ప్లాస్టిక్ నిషేధించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని అన్నారు. పంచ భూతాలను కలుషితం చేస్తున్న ప్లాస్టిక్ నివారణకు అందరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ కమిషనర్, తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కొరకై నగరపాలక సంస్థ పరిధిలో 5090 మొక్కలు, తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ పరిధిలో 15 వేలు మొక్కలు నాటుతున్నామని అన్నారు. ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని ప్లాస్టిక్ ఫ్రీ సిటీ గా మార్చేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. మొక్కలు నాటిన తరువాత వాటిని సంరక్షించాలని అన్నారు. ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా వినియోగించే వాటి పట్ల కూడా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. అందరి సహకారంతో ప్లాస్టిక్ ను పూర్తి స్థాయిలో నిషేధించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్ సేతుమాధవ్, ఏసిపి బాలాజి, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కలను నాటుదాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

- పర్యావరణ పరిరక్షణ దినోత్సవంలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

విశాలాంధ్ర-రేణిగుంట: ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం రేణిగుంట పట్టణంలోని పాత చెక్ పోస్ట్ కూడలి వద్ద ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఛైర్మన్ సుగుణమ్మ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం కమిషనర్ మౌర్య పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లల చేత మొక్క నాటిస్తే పిల్లలు వాటికి నీరు పోసి పెంచుతారని ఈ సందర్భంగా తెలియజేశారు. మా నాన్న బొజ్జల గోపాలకృష్ణారెడ్డి మా ఇంట్లో నా చేత ఒక మొక్క నాటించారని అది ఇప్పటికీ అలాగే ఉందని మనం ఉన్నా లేకపోయినా చెట్లు ఎప్పటికీ అలాగే ఉంటాయని భవిష్యత్తు తరాలకు మంచి ఆరోగ్యాన్ని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తుందని స్పష్టం చేశారు. ముందు చూపుతో ఆనాడే స్వర్గీయ ఎన్టీ రామారావు అడవులలోను మరియు అనేక ప్రాంతాలలో హెలికాప్టర్ ద్వారా విత్తనాలు చల్లారని, అదేవిధంగా ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సైతం హరితాంధ్ర విజన్ తో రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది మొక్కలను నాటించారని గుర్తు చేశారు. తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ కాలుష్యం తగ్గాలన్న మనిషి ఆరోగ్యంగా జీవించాలన్న ప్రతి ఒక్కరూ మొక్కలను నాటడం ఒక ఫ్యాషన్‌గా తీసుకోవాలని సూచించారు. అంతేకాకుండా రేణిగుంట లోని మంచినీళ్ల గుంటను, బిస్మిల్లా నగర్ లోని పార్కును కూడా తుడా నిధులతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాషా, బుజ్జి నాయుడు, కొరియర్ రవి, తహసీల్దార్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.